# 8వ ప్రియురాలు

## బి.జి.కె. మురళీధర

జాన్ చాలా బుద్ధిమంతుడు. అయితేనేమి వాడు ఇదివరకు కాయకష్టం చేసి ఒక చిల్లిగవ్వను సంపాదించిందంటూ లేదు. ఎవరిదో దూరపు బంధువుల—వారి 'విల్' మూలంగా దొరికిన పదిలక్షల రూపాయలను లగ్జరీ బ్రతుకు కోసం ఖర్చు పెట్టాడు. ఈ డబ్బుని ఖర్చుపెట్టడంలో సహాయపడిన ఎటువంటి మిత్రుల నుంచి ఇప్పుడు ఒక చిల్లి గవ్వకూడా సహాయం కాని, చివరికి అప్పు కూడా దొరకదని వాడికి తెలుసు. అందుకే అతను నేరుగా కుబేరుని దగ్గరకెళ్ళాడు. ప్రపంచానికెల్లా శ్రీమంతుడు కుబేరుడు గదా? అతన్ని మభ్యపెట్టుకుంటె తన పని తేలికౌతుందని వాడికి తెలుసు.

పాపము నాయకుడైన సైతాన్—కుబేరుని మధ్య చాలా ఆత్మీయత మిత్రత్వం వున్న సంగతి వాడికి తెలుసు. సైతాముని కృప లేకుంటె శ్రీమంతుల దగ్గర ధన—కనకముల రాశులు అట్టె చేరడం సాధ్యం కాదని— అందుకని జాన్ కూడా సైతాముని తన ఆప్త మిత్రునిగా భావించాడు. జాన్ నేరుగా కుబేరుని వద్దకు వెళ్ళి తనకు డబ్బు కావాలని అడిగాడు. "డబ్బుకు గ్యారంటీగా తాకట్టుపెట్టడానికి నీ దగ్గరేముంది?" కుబేరుడు ప్రశ్నించాడు.

"నా ఆత్మ—" ప్రశ్నకు జవాబుని ముందే సిద్ధపరచుకుని వచ్చి జవాబు చెప్పాడు. "నీ ఆత్మ?..." నీ ఆత్మతో నాకు ఎట్టి ప్రయోజనం లేదు. అన్నాడు—నా మిత్రుడు సైతాన్‌కి బహుశా నీ ఆత్మ గూర్చి కాస్త ఆసక్తి వుంటుదేమో... ప్రయత్నించు" కుబేరుడు చెప్పాడు.

సైతాముని కలయిక కోసం ఒక నిర్దిష్టమైన రోజును కుబేరుడు నిర్ణయించాడు. ఆ సమయానికి సరిగ్గా జాన్ మళ్ళీ కుబేరుని దగ్గరకొచ్చాడు. అతని ప్రక్కన సైతాను విరాజమానుడై యున్నాడు. "నీకు డబ్బు అవసరం చాలా వున్నట్టు తెలిసింది" సైతానే ముందు పలికాడు.

"ఔను! బ్యాంకులు— కంపెనీలు వారు నాకు ఎంతైనా డబ్బు ఇస్తారు. కాని నేను శ్రద్ధగా పనిచేయ్యాలని వారి మొదటి నిబంధన. కాయకష్టం చేయడమంటే నాకు గిట్టదు. అందుకే నేను మీ దగ్గరకొచ్చాను అలాగే నా ఆత్మను మీకు తాకట్టుపెట్టడానికి సిద్ధంగా వచ్చాను" జాన్ చెప్పాడు.

"నిన్ను గురించి నాకు చాలా తెలుసు. ప్రతి రోజు నీ ఆత్మ అప్పుడప్పుడు తప్పక నాదగ్గరకొస్తుంటుంది. నీ ఆత్మను నేను తాకట్టు పెట్టుకుంటె ప్రయోజనమేముంటుంది?" సైతాను ప్రశ్నించాడు.

"నా ఆత్మ కొన్ని సార్లు మంచి పన్లు చేయడానికి కూడా ప్రేరణయిస్తూ వుంటుంది. ఒక వేళ దాని ఆదేశ ప్రకారం నేను నడుచుకుంటె నేను ఏదైనా దేవస్థాన పూజారినిగాని లేకా సన్యాసినై అరణ్యంలోకి వెళ్ళడంగాని— ఖచ్చితంగా జరుగగలదు. అలాంటప్పుడు నాఆత్మ మీ దగ్గరకెలా రాగలదు? నా ఆత్మ కలయిక మీకు కలగకుండానే పోతుంది" చాలా చమత్కారంగా చెప్పాడు జాన్.

తన ముందు నిలబడిన వ్యక్తి చాలా బుద్ధిమంతుడని గ్రహించిన సైతాన్ ప్రశ్నించాడు. "నీ ఆత్మ ప్రస్తుతానికి వద్దు. నీకు ఎవరైనా ప్రియురాలు వుంది గదా?"

"ఔను!"

"అలాయితే ఒక నిబంధన. నీ ప్రియురాలు నిన్ను ప్రేమిస్తూ— ప్రేమిస్తూ పరాయివాడితో సంబంధాన్ని పెట్టుకుని నీకు ద్రోహం చేసే వరకు నీకు డబ్బు ఇస్తూనే వుంటాను. నీ ప్రియురాలు విశ్వాసద్రోహం చేసిన క్షణం నుంచి డబ్బు దొరకడం ఆగిపోతుంది. అప్పుడు నీ ఆత్మని తీసుకెళ్ళడానికి నేనే వస్తాను."

"అదేం కుదరరదు. ఒక ఆడదాని నిజాయితీని పరీక్షించడానికి నా ఆత్మకు పందెం పెట్టడానికి నేనేం మూర్ఖుణ్ణి కాను. ఈ ప్రేమ ఈ ప్రేయసులకు ఒక్క పైసా విలువ లేదనేది నాకు మాత్రం తెలియదా?"

"జాన్ నువ్వు అనుభవస్తుడవని నాకు తెలుసు. నీకు డబ్బు కావాలంటే వుండేది ఇదొక్కటే మార్గం. నీ అయిదుగురు ప్రియురాళ్ళ నిజాయితీ పరీక్ష ముగిసే వరకూ అవకాశమిస్తాను... కానీ..."

"ఊహూ— చివరికి పదిమందిని అయితే ఆ నిబంధనానికి నేను ఒప్పుకోడానికి సిద్ధంగా వున్నాను" మధ్యలోనే జాన్ చెప్పాడు.

చివరికి ఎనిమిది సంఖ్యకు ఇద్దరూ ఒప్పుకున్నారు.

సైతాన్ జాన్‌కు ఒక చిన్న పెట్టెలాంటి డబ్బాను ఇస్తూ చెప్పాడు— "నీ ప్రియురాలు నిన్ను మోసం — లేకా విశ్వాస ద్రోహం చేసిన క్షణంలో సరిగ్గా ఈ డబ్బానుంచి గుర్రం వచ్చే స్వరం వినవస్తుంది."

"కానీ గుర్రం నవ్వడం ఇదివరకూ కనీ—వినీ ఎరుగను—" జాన్ తన సందేహం ముందుంచాడు.

"డబ్బాలో నుంచి బయటికొచ్చే స్వరం విన్నప్పుడు నీకే తెలుస్తుంది" సైతాను చెప్పడం ముగిసినంతలో డబ్బాలో నుంచి ఒక విచిత్రమైన స్వరం వినిపించింది. గుర్రం స్వరంలాగే వున్నా అదే మాదిరిగా నవ్వినట్లు అనిపించింది.

"నీ మొదటి ప్రియురాలు నీకు ద్రోహం చేసింది చూడు. ఆమె ఎవరితో కాపురం సాగిస్తున్నట్టుంది."

"ఇలా అవుతుందని నాకు ముందే తెలుసు. ఆమెతో చాలా మంచిగానే ప్రవర్తించాను. ...

ఇటాలియన్ మూలం: బ్రీన్‌రోల్డ్

చూస్తుంటె నాకు డబ్బు అవసరం చాలా వున్నట్టు అన్పిస్తుంది'' జాన్ అన్నాడు.

సైతాన్ చెప్పాడు ''నీ బ్యాంకు అకౌంటుకి అప్పుడే జమా— చేయడమయింది. డబ్బు ఖర్చు అవుతున్నకొద్దీ నీ ఖాతాకు జమ వేయడమౌతుంది. కాన నీ ఎనిమిదవ ప్రియురాలు నీకు ద్రోహం చేయగలిగేంతవరకూ ఇది జరుగుతూనే వుంటుంది. నిబంధనాన్ని మనవకు.''

కృతజ్ఞతను సూచిస్తూ జాన్ అక్కడ్నుంచి బయల్దేరి వచ్చాడు. ప్యారిస్ వచ్చి ఒక ఫైవ్‌స్టార్ హోటల్లో బస చేసాడు. కొద్దిసేపట్లో బార్ వున్న విభాగానికొచ్చి గ్లాసులో ఒక పెగ్ విస్కీ పోసుకున్నాడు. ఈ సమయంలో అందమైన భూషణాలను ధరించి— తమ అంగాంగములను ప్రదర్శిస్తూ, యువకులతో మద్యం సేవిస్తూ, నర్తన చేస్తూ మధ్య రాత్రి వరకూ కాలం గడపడానికి వచ్చిన యువతులను చూస్తూ—కుర్చీలో కూర్చుని మద్యం సేవిస్తూ ప్రతి యొక్క యువతుల మీద దృష్టివేయనారంభించాడు. ఒక్కసారిగా వాడి దృష్టి అందమైన—యౌవనభరితమైన యువతి మీద కేంద్రీకృతమయింది. అప్సరసలా వుండే అమ్మాయినే వాడు వెతుకుతూండేది.

అందమైన దుస్తులు—ఆభరణములు ఆమె అందానికి ఇంకాస్త మెరుపునిచ్చాయి. మెరిసే నీలం రంగుల కళ్ళు. యాపిల్ పళ్ళులాంటి నునుపైన చంపలు. నిండియున్న యౌవనం! రసిక పరుషునికి ఇంకేం కావాలి? సమాజంలో తమ ప్రతిష్టను పెరిగేలా చూసుకోడానికి ఆడది ఆభరణాలు—దుస్తులు వాంఛిస్తుందని అతనికి తెలుసు. ''నాదగ్గర చాలా అందమైన—ఖరీదుగల ఓవర్‌కోసు ఒకటుంది. నీలాంటి అందమైన అమ్మాయి సేవ కోసం వేచియుంది. స్వీకరిస్తావా?'' యువతి దగ్గరకెళ్ళి కావ్యమయంగా అడిగాడు జాన్. ''ష్యూర్!...'' వాడి నేరు ప్రశ్నకు ఏ జంకూ లేక జవాబిచ్చింది. ఆమె చేతిలో తన అడ్రెస్ కార్డిచ్చి బయటికొచ్చాడు.

మరసటి రోజు ఆమె జాన్ వున్న చోటుకు వచ్చినప్పుడు జాన్ తన దగ్గర వుండే అద్భుత డబ్బాగురించి వివరించాడు. ''నన్ను మోసం చేసి మరొక యువకునితో స్నేహం చేసిన వెంటనే ఈ డబ్బా నుంచి గుర్రం నవ్వే స్వరం వినవస్తుంది. నా మనస్సుకు బాధ కలిగిస్తుంది. అప్పుడు నీకు దొరికే కానుకలన్నీ నిలబడిపోతాయి. ఈ విషయం జ్ఞాపకంలోవుంచుకో''.

''కాని జాన్! నేను మీకు ఎప్పుడైనా ద్రోహం చేస్తానని మీరు...''

అదికాదు డార్లింగ్ ఎడనా...మరి...'' అంటూ ఆమె మాటను ఆపగలిగాడు.

మరుసటిరోజు రెండుగంటల వేళకు డబ్బాలో నుంచి గుర్రం నవ్వుతున్న శబ్దం వినవచ్చింది. ఎడనా వచ్చినప్పుడు ఆమెను ప్రశ్నించాడు. ''ఈ డబ్బా నిజంగా పన్జేస్తుందా— లేదా అని తెలుసుకోడానికి అలా చేసా'' ఆమె జవాబిచ్చింది.

?


ఎడనా లాంటి అందగత్తెని ఎంచుకుని చాలా పెద్ద తప్పు చేసానని జాన్‌కు అన్పించింది. ఇలాంటి అమ్మాయిలు ప్రేమికులను మారుస్తూ ఉండడమే ఒక మహత్కార్యమని భావిస్తారు. ఈసారి అందంతో పాటు వ్యవహార జ్ఞానం తెలిసిన అమ్మాయిని చేపట్టాలి. అని ఆలోచించి, అప్పుడే కాన్వెంట్ చదువు ముగించి బయటికొచ్చిన అమ్మాయిని ఎంచుకున్నాడు. ఆమెకు కర్తవ్యాన్ని—నిజాంబతిని



గురించి బోధించాడు.

"నేను నీ అన్నదాత! ఆశ్రయదాతునికూడా. నిజం చెప్పాలంటే నేనే నీ సర్వస్వం. ఎంతవరకూ నువ్వు నాకు విశ్వాస ద్రోహం చేయ్యలేవో ఎంతవరకూ నీ సంపూర్ణ బాధ్యత నాకు నెందింది."

ఒక నెల వరకు బాగా జరిగింది. ఒక యువకుడు తనను పురమాయించి హోటల్ రూమ్ ఒకటిని తీసుకెళ్ళడానికి ప్రయత్నించాడని— అప్పుడు తనకు కర్తవ్యం జ్ఞాపకమై అలాంటి వ్యవహారానికి అవకాశమివ్వలేదని ఆమె ఒక రోజు జాన్‌కు చెప్పింది. దీన్ని విని జాన్ సంతోషంతో




ఎగిరి పడ్డాడు. ఆమెకు విలువైన కానుకనిచ్చాడు. ఇలైన మూడు రోజులకే డబ్బాలోని గుర్రం నవ్వేసింది. జాన్ అసహనంతో అడిగినప్పుడు "నా కర్తవ్యం గురించి మీరు మరీ మరీ గుర్తు చేస్తున్నారు. నిజం! ఆ రోజు కలసిన అబ్బాయి మళ్ళీ కనబడ్డాడు. తను చెప్పినట్టు వినకపోతే ఆత్మహత్య చేస్కుంటా నని బెదిరించాడు. దానికి అవకాశం ఇవ్వకుండా వుండేది నాబాధ్యత అని నేను భావించాను." జాన్ చాలా కోపోద్రిక్తుడైనాడు. దాన్ని చూసి ఆమెకు చాలా ఆశ్చర్యం కలిగింది. "ఎవరైనా నా ప్రాణం పోతుంది అన్నప్పుడు వారి ప్రాణం కోసం ఎలాంటి త్యాగాన్నైనా చెయ్యాలని మా స్కూల్లోనేర్పించారు" ఏడ్చే స్వరంతో చెప్పింది.

నగర విలాస జీవనం— విలాస యువకులతో మసలిన అందగత్తెను ఆదరించి చేపట్టి ప్రియురాలిగా తెచ్చిపెట్టుకోవడం చాలా అపాయమని జాన్ ఆలోచించాడు. ఈసారి ఎవరూ కన్నెత్తి చూడ్డానికి కూడా వెనుకంజవేయుగల అందవిహీనురాలైన కురూపియైన అమ్మాయిని ఎంచుకున్నాడు. ఆమె ఎంత అందవిహీనురాలంటే దీపములన్ని ఆర్పించి అంధకారంలో ఆమెను తన బాహులో బంధించే ధైర్యం చేసేవాడు.

ఈ కురూపియైన అమ్మాయి జాన్ ఇంటికి వచ్చిన పదకొండవరోజుకు సరిగ్గా డబ్బాలోంచి గుర్రం నవ్వుతున్నాట్టు వినవచ్చింది.

"ఇదెలా సాధ్యం? ఇంత తొందరగా వేరేవాడ్ని ముడేస్కున్నావా?" జాన్ ఆశ్చర్యంతో అడిగాడు.

"నువ్వు ఊహించుకున్నంత అందవిహీనురాలు నేను కాదని నిరూపించుకోడానికి నేనలా చేయా ల్సొచ్చింది. అర్థమయిందా?" వయ్యారంగా తన విజయపు నవ్వును వెదజల్లుతూ చెప్పింది.

... వదుచుకోవటమే తెలిసొచ్చింది. ... వీరి పరమ ... ను. ... తన్ని ఆరంభిం

చాడు. నీక్కావాలంటే నన్ను మోసం చేయ్. నాకన్నా బాగున్నా యువకుడు ఎవరైనా దొరికితే వాడితో సుఖించు. జీవితంలో ఐశ్వర్యం మహత్తరమై నది కాదు. యౌవనం మహత్తరమైనది." చివరికి ఇంతైనా చెబితే తనను మోసం చెయ్యరని అతని ఊహ! తన అయిదవ ప్రియురాలికి ఈ విషయాన్ని మరీ మరీ చెప్పేవాడు. తను తెచ్చిన ఏదైనా కనుక ఆమెకు అంతగా నచ్చకపోతే ఛ! నేనెలాంటి ప్రేమికుణ్ణి— నీకేది ఇష్టమో నేనింతవరకూ తెల్సుకోలేకపోయానే—" అనుకుంటూ తనను తనే తిట్టుకునేవాడు. వాడి ఈ ఉపాయం మూడు నెలల వరకూ పన్జేసింది. చివరికి ఓ రోజు డబ్బాలోని గుర్రం నవ్వేసింది—

"ఇప్పుడైనా సంతోషమైయిందా? మిమ్మల్ని మోసం చేసే విషయం నాకు కలలో కూడా వచ్చేది కాదు. కాని మీరు మాత్రం ప్రతిరోజు మరీమరీ ఆదే విషయాన్ని చెబుతూండేవారు. మీసంతోషమే నా సంతోషం కదా? అందుకే మీరు చెప్పినట్టు చేసా" అమ్మాయి నసుగుతూ చెప్పింది.

ఆడవాళ్ళ స్వభావాన్ని తెల్సుకోడం ఆ బ్రహ్మత రం కూడా కాదు— అతనికి అన్పించింది. చివరి ముగ్గురు ప్రియురాళ్ని ఒకేసారి తన ఇంటికి తీస్కొచ్చి చెప్పాడు. "మీకు ఎటువంటి నిబంధనా పెట్టదానికి ఇష్టపడను. ఒకే ఒక విషయం మీకు చెప్పబోతాను. చివరివరకూ నాకు విశ్వాస ద్రోహం చేయనివార్ని నేను పెళ్ళి చేస్కుంటాను."

ఇప్పుడు జాన్ అత్యంత ఉల్లాస—సుఖవంతమైన జీవితాన్ని గుడుపుతున్నాడు. ముగ్గురు అమ్మాయిలు జాన్‌ని వివాహం చేస్కోడానికి ఇష్టపడవారంభిం చారు. అయిదు నెలల తర్వాత ఒకామెకు ఒక కోటీశ్వరుని కొడుకుతో వివాహమైంది. వాడ్ని

వద్దని వుండివుంటె అలాంటి అవకాశం ఆమెకు మరలా దొరకడం దుర్లభం!

తన ఎనిమిదవ ప్రియురాలితో సరస సల్లాపంలో వుండినప్పుడు గుర్రం నవ్వుల శబ్దం వినవచ్చింది. తన ఏడవ ప్రేయసి తనవలా మోసం చేసిందని వాడికి తెలిసింది. "నువ్వు నన్ను మోసం చెయ్యక ముందే నిన్ను పెళ్ళాడుతాను. త్వరగా బయల్దేరు" అన్నాడు జాన్. తన ఎనిమిదవ ప్రియురాలిని పెళ్ళాడాడు.

జాన్‌క ఆమెకు పెళ్ళైన అయిదు రోజుల తర్వాత డబ్బానుంచి గుర్రం నవ్వు శబ్దం వినవచ్చింది. అదే సమయానికి సరిగ్గా సైతాన్ తన నిబంధన ప్రకారం జాన్ ఆత్మను తీసుకెళ్ళడానికి వచ్చాడు.

"నా ఆత్మను ఇచ్చే ప్రశ్నే లేదుగదా!" జాన్ అమాయకుడిలాగ చెప్పాడు.

"ఎందుకు? డబ్బాలోని గుర్రం ఎనిమిదవ సారిగా నవ్వే శబ్దం నువ్వు వినలేదా?" సైతాన్ ప్రశ్నించాడు.

"విన్నాను. కాని మీరు ఇచ్చిన డబ్బాలోని గుర్రం లెక్క తప్పింది—అంతే! ఇప్పుడు ... మోసం చేసింది నా ప్రియురాలు కాదు. నా ... కావాలంటే చూడండి" అంటూ రిజ... వివాహపు రసీదును చూపించాడు.

"నిజంగా నువ్వు బుద్ధిమంతుడువి. నీ ము... ఓ హామిని అంగీకరించి తీరాలి. ఏమైనా చివరికి ... రోజు నీ ఆత్మ నాదగ్గరకు రాక తప్పదు కదా!" ... నవ్వుతూ చెప్పిన సైతాన్ అదృశ్యమైనాడు.

బైబల్ చదువుతున్న జాన్ అది మూసి ప్రార్థనాభవనంవైపు సాగాడు...